PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 19-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 257 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

14-03-2026

దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి (ప్రధాన న్యాయమూర్తితో కలిపి) పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. పేజి 2లో ▶



## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి పెరిగింది. పేజి 2లో ▶



## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేజి 2లో ▶

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

కేటీఆర్ ప్రత్యేక పోస్ట్



2లో

# రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

## రుణమాఫీ, సాగునీటి విడుదల, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు

- రైతు రుణమాఫీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- సాగునీటి విడుదలపై అధికారులకు కీలక ఆదేశాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- తేమ శాతం పేరుతో రైతులను వేధించొద్దని స్పష్టం
- గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే సిద్ధం చేయాలని సూచన
- రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు
- వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ అధికారులతో సీఎం సమావేశం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ అమలు పురోగతి, సాగునీటి విడుదల పరిస్థితి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. రుణమాఫీకి అర్హులైన ప్రతి రైతుకు పారదర్శకంగా లబ్ధి చేకూరేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు లేదా బ్యాంకింగ్ ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టరాదని, అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.

2లో..

## రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

### ఇంధన పొదుపునకు ఢిల్లీ చర్యలు



మిగతాది 2లో

పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి.. 'లవ్‌యూ' అని నోట్ రాసి..!



మిగతాది 2లో

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి



మిగతాది 2లో

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని



మిగతాది 2లో

# మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని కుటుంబంతో కలిసి దర్శించిన మంత్రి

- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరిక
- కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత మరింత పెరిగిందని వ్యాఖ్య
- ఫోరెన్సిక్ వ్యవస్థ బలోపేతంతో వేగంగా ఆధారాల సేకరణ
- నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయని మంత్రి వెల్లడి



కాణిపాకం: మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత ఎంతో పెరిగింది. ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేయడంతో సంఘటన జరిగిన కొద్ది గంటల్లోనే అక్కడికి చేరుకుని తగిన ఆధారాలను సేకరిస్తున్నారు. ఫలితంగా నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయి. పోక్సో కేసుల్లో నిందితులకు మూడు నెలల్లోనే శిక్ష పడుతోంది. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. వైకాపా నాయకులు ఆరోపిస్తున్నట్లు ఎవరిపై కక్షపూరిత చర్యలకు పాల్పడటం లేదు. కూటమి ప్రభుత్వ హయాంలో కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

- కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని కేటీఆర్ డిమాండ్
- హైదరాబాద్ ఎల్బీనగర్‌లో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో వ్యాఖ్యలు
- బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం స్పందించలేదని ఆరోపణ
- కాంగ్రెస్, భాజపా కలిసి అన్యాయం చేయాలని చూశాయని విమర్శ
- బాలికకు న్యాయం కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీయేనని వ్యాఖ్య
- బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటంతోనే న్యాయం దిశగా చర్యలని పేర్కొన్న కేటీఆర్
- 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదాలతో మాత్రమే సరిపోదని విమర్శ



మిగతాది 2లో

# సంపాదకీయం

## మన పొదుపు DNA పోతోంది!

పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు.
ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం.సూపర్ బజార్లకు వెళ్లిన వాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు.గతంలో ముఖ్యమంత్రులు సాధారణ ప్రజలవలె ప్రయాణికుల విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు.తెలంగాణలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని లారీల్లోకి ఎక్కించడానికి హమాలీలు లభించడం లేదు. గతంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి హమాలీ పనులు చేసే వాళ్లు వచ్చేవారు. వాస్తవ పరిస్థితి ఇది కాగా, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం గురించి గొప్పగా చెబుతోంది. ఉపాధి లభించనప్పుడే కదా ఉపాధికి హామీ ఉండాలి? పని ఉన్నా చేయడానికి మనుషులే దొరకనప్పుడు ఉపాధికి హామీ ఏమిటి?ఒకప్పుడు ప్రపంచ దేశాల పరిణామాలతో సంబంధం లేకుండా తలెత్తుకొని జీవించిన దేశం మనది. ఒకవైపు అభివృద్ధి చెందామని చెబుతూనే మరో వైపు అంతులేని సంక్షేమ పథకాలు దేనికి? ఈ రెండింటిలో ఏది నిజం? ఏది అవసరం?'గడ్డు పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రజలంతా పొదుపు పాటించాలి. చమురు వాడకం తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలంతా ఇప్పుడు పొదుపు మంత్రం జపిస్తున్నారు. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు తమ వాహన శ్రేణుల సంఖ్యను తగ్గించుకున్నారు. పొదుపు వైపు ప్రజలను మళ్లించడానికి ఇటువంటి చర్యలు ఉపయోగపడవచ్చునుగానీ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించగలవా? దేశ స్వావలంబన ఎండమావిగానే మిగిలిపోతుందా? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లభించదు. భారతీయుల డీఎన్ఏలో పొదుపు అంతర్భాగంగా ఉండేది. పొదుపు చేసుకోవడంతోపాటు కష్టపడి పనిచేయడం భారతీయుల లక్షణం. ఈ రెండు లక్షణాలే మన బలం కూడా! ప్రపంచీకరణ పుణ్యమా అని ఇప్పుడు వీటికి మనం దూరమయ్యాం. కేంద్ర, రాష్ట్రాల పాలకులు పోటీ పడి మరీ ప్రజలను వినిమయతత్వంలోకి నెట్టారు. దీంతో అప్పుచేసి పప్పు కూడు తినడానికి ప్రజలు అలవాటుపడ్డారు. తోటి వాడు తొడ కోసుకుంటే తాను మెడ కోసుకునేలా చేశారు. ఫలితంగా ఇప్పుడు మళ్లీ పొదుపు చేయండి మహాప్రభో అని ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి. పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు. అప్పు చేయడాన్ని అవమానంగా భావించిన ప్రజలకు... అప్పు చేయడం నిత్యావసరంగా మార్చిన ఘనత రాజకీయ పార్టీలది కాదా? కన్స్యూమరిజంను ఫ్యాషన్‌గా మార్చింది ఎవరు?సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు, మితిమీరిన వినిమయతత్వంతో ప్రజలు అప్పులపాలు అవడానికి పాలకులు కారణం కాదా? కూలీనాలీ చేసుకునే వారి చేతిలో కూడా రెండేసి సెల్‌ఫోన్లు అవసరమా? ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? జీవన ప్రమాణాలు పెరగడమంటే అప్పు చేసి పప్పు కూడు తినడమా? నిజంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే సంక్షేమ పథకాల అవసరమేమిటి? ఉత్పాదక వ్యయం నుంచి అనుత్పాదక వ్యయంవైపు దేశంతో పాటు ప్రజలూ మళ్లడం వికాసం అవుతుందా? నిజంగా దేశం అభివృద్ధి చెంది ఉంటే మన రూపాయి విలువ నానాటికీ ఎందుకు పతనమవుతోంది? ఎగుమతులు పెంచుకోకుండా విచ్చలవిడిగా దిగుమతులను ప్రోత్సహించడం ఏమిటి? ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా రేపటి గురించి ఆలోచించకుండా అప్పులు చేయడం ఏమిటి? నిజమైన ధనవంతుడు ఎవరు అంటే అప్పులేని వాడని ఒకప్పుడు చెప్పుకొనేవారు. ఇప్పుడు ఎంత ఎక్కువ అప్పు చేస్తే అంత గొప్ప అన్న భావనను వ్యాపింపజేశారు. ప్రభుత్వాలు కూడా లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఏమిటో తెలియదు. ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా విలాసాలకు అలవాటుపడేలా చేసింది ఎవరు? సంపాదనలో, సామర్థ్యంలో పోటీ ఉండాలి కానీ అప్పులు చేయడంలో పోటీ ఏమిటి? బడా పారిశ్రామికవేత్తలు అప్పులు చేస్తూ ఎగవేస్తుండగా సామాన్య ప్రజలు మాత్రం అప్పుల నుంచి బయటపడేందుకు అప్పు మీద అప్పు చేసుకుంటూ పోతున్నారు. మన దేశానికి మానవ వనరులే అతి పెద్ద ఆస్తి అని గర్వంగా చెప్పుకొనేవాళ్లం. ఇప్పుడు ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం. మన దేశానికి అసలైన ప్రమాదం పనులు చేయడానికి మనుషులు దొరకని పరిస్థితుల వల్ల ఏర్పడనుంది.

**పొదుపు... అదుపు**

ప్రధానమంత్రి చెబుతున్న పొదుపు విషయానికి వద్దాం! బంగారం కొనుగోళ్లు ఒకప్పుడు తక్కువగా ఉండేవి. మహిళలు పొదుపు చేయడం ద్వారా దాచుకున్న డబ్బుతో బంగారం కొనుక్కొనేవారు. కాసు బంగారం కొనాలన్నా ఒకటికి నాలుగుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు బంగారం కొనడానికి కూడా అప్పులు దొరుకుతున్నాయి. ఏమీ తోచకపోయినా నగల దుకాణానికి వెళుతున్నారు. బంగారం విషయంలోనే కాదు-- ఇంట్లో నిత్యావసరాల వినియోగంలోనూ దుబారా అధికం అయింది. సూపర్ బజార్లకు వెళ్లినవాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు. చమురు వాడకం విషయమే తీసుకుందాం! ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారు కదా? అయినా భద్రతను కుదించడం లేదు. ఇప్పుడు ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఇలాంటి సందర్భాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కాస్త అతి ప్రదర్శిస్తారు. ప్రధాని మోదీపై ప్రస్తుతం ఉన్న మోజు వల్ల కాబోలు ఆయన ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అతిగా స్పందిస్తే విమర్శలపాలు అవుతామన్న వాస్తవాన్ని ఆయన విస్మరించారు. ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది.

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి.. 'లవ్‌యూ' అని నోట్ రాసి..!

మొదటిపేజీ తరువాయి
ఛత్తీస్‌గఢ్ లోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన డజన్ల కొద్ది స్టీల్ ట్యాప్‌లు చోరీకి గురయ్యాయి. అయితే, దొంగతనానికి పాల్పడిన వారు నోట్ రాసిమరీ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. సుర్గుజా జిల్లాలోని అంబికాపుర్‌లో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. దొంగలు దాదాపు 73 ట్యాప్‌లు ఎత్తుకెళ్లారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇదే క్రమంలో చోరీ చేసిన వారు నేలపై ఉన్న దుమ్ము మీద 'లవ్ యూ' అని రాసి వెళ్లినట్లు వెల్లడించారు. డ్రగ్స్‌కు బానిసైన వారు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకృష్ణ పాఠక్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంలో దొంగతనం జరగడం ఇది మూడోసారని తెలిపారు. దొంగలు నోట్ రాసిమరీ వెళ్లారంటే.. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని స్పష్టమవుతోందన్నారు. ఈ సందర్భంగా పోలీసుల పనితీరును ఆయన పశ్నించారు. పార్టీ నేతల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అంబికాపుర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని

మొదటిపేజీ తరువాయి
నరసరావుపేట: హైకోర్టు ఆదేశాలతో మాజీ మంత్రి, వైకాపా నేత విడదల రజని తన పాస్‌పోర్ట్‌ను పల్నాడు జిల్లా నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు.
తెదేపా నేత పిల్లి కోటి ఫిర్యాదుతో విడదల రజనీతో పాటు మరికొందరిపై చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో ఆమె పాస్‌పోర్ట్ అప్పగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఆదివారం డీఎస్పీ హనుమంతరావుకి తన పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేశారు.

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక సభ అయిన కరీంనగర్ సింహగర్జన సభకు 25 ఏళ్లు నిండాయి. ఈ మేరకు అప్పటి పేపర్ క్లిప్పింగ్‌లను ట్యాగ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 2001 మే 17న జరిగిన సింహగర్జన నుంచి ఇటీవలే పూర్తయిన రజతోత్సవ వేడుకల వరకు బీఆర్ఎస్ పార్టీ అదే జోష్‌లో ఉందని అన్నారు. కనుచూపు మేరల్లో అంతా అంధకారం, అన్నీ అపనమ్మకాలు, గత కాలపు గాయాలు.. ధనం బలం లేదు.. రాజకీయ బలగం లేదు. అయినా సింహగర్జన సభకి జనం పోటెత్తిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. తనను కన్నభూమి తెలంగాణ.. ఎందుకిలా గోస పడుతుందన్న ఆవేదన, మాతృభూమిపై గుండెల నిండా పొంగే తెలంగాణ ప్రేమ, రాష్ట్రాన్ని సాధించాలన్న నిండైన పట్టుదల, ప్రజలు అండగా ఉంటారన్న భరోసా.. ఈ నాలుగే ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను నడిపించిన నాలుగు రథ చక్రాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఖర్బూజా తిని ఐదుగురికి అస్వస్థత.. చికిత్స పొందుతూ 13 ఏళ్ల బాలుడి మృతి

రాయగడ పట్టణం: ఖర్బూజా తిని ఐదుగురు అస్వస్థతకు గురి కాగా, బాధితుల్లో ఓ బాలుడు



చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఒడిశాలోని కేంద్రపడ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు... పట్టముండేయి సమితి కుపుని గ్రామానికి చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులు ఖర్బూజా పండు తిన్నారు. ఆ తరువాత వారందరూ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో బాధితులను తొలుత కేంద్రపడ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన చికిత్స కోసం కటక్ ఎస్సీబీ ఆసుపత్రికి తరలించారు. వీరిలో స్వాధీన్ సేనాపతి(13) అనే బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఖర్బూజా తిన్నాకే ఇలా జరిగిందని బాధిత కుటుంబీకుడు మలాయ సేనాపతి ఆరోపించారు. దీనికి స్పష్టమైన కారణాలు ఇంకా తెలియలేదని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పెద్దచింతకుంటలో భారీ చోరీ.. 30 తులాల బంగారం.. నగదు అపహరణ

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పెద్ద చింతకుంటలో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. చింతకుంటకు చెందిన వలి ఇంటి వెనుక వైపు నుంచి ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులో ఉన్న సుమారు 30 తులాల బంగారం, ఒక కేజీ వెండి, లక్ష రూపాయల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇటీవలే వలి రెండవ కుమార్తెకు వివాహం జరిపించారు. కొద్దిరోజులకే పుట్టింటికి వచ్చిన కొత్త పెళ్లికూతురు బంగారం కూడా ఆ బీరువాలనే ఉందని, పెద్ద కుమార్తె బంగారం కూడా బీరువాలో పెట్టగా మొత్తం దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. పెద్ద కుమార్తె భర్తతో కలిసి సుమారు పది సంవత్సరాల నుండి పుట్టింట్లోనే కాపురం ఉంటుంది. కుటుంబంలోని అందరి బంగారాన్ని బీరువాలో పెట్టి ఇంట్లో నిద్రపోతున్న సమయంలో దుండగులు బీరువాను పగలగొట్టి నగదు, బంగారం, వెండి చోరీ చేశారని బాధితులు వాపోయారు. పోలీసులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి పరిశీలించి విచారణ చేపట్టారు.

## రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**సాగునీటి విడుదలపై ఆదేశాలు**

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు తగిన నీరు అందేలా ప్రణాళిక రూపొందించాలని సాగునీటి శాఖ అధికారులకు సీఎం సూచించారు. ప్రాజెక్టుల వద్ద నీటి నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

**రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి**

రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.
సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి
ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ బీఎల్ఏలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు."ఒక బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం మిన్నకుండిపోయింది. కాంగ్రెస్, భాజపా కలిసి బాలికకు అన్యాయం చేయాలని చూశాయి. కానీ, ఆమెకు న్యాయం జరగాలని నిలబడి పోరాడింది బీఆర్ఎస్ పార్టీయే. బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటం వల్లే బాలికకు కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చింది. రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో పరిస్థితులు మారిపోయాయి. ప్రధానమంత్రి మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారు. కేవలం నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదు. కేంద్రమంత్రి కుమారుడిపై లుక్‌ఔట్ నోటీసు ఇచ్చే పరిస్థితి వచ్చింది. బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయకపోతే విచారణ సరిగా జరగదు. తప్పు చేసిన వ్యక్తిని 9 రోజులు దాచిపెట్టింది, బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసింది కేంద్రమంత్రే. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారత దేశానికే అవమానకరం" అని కేటీఆర్ అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రమే ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం డబ్బులిస్తున్నా.. రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదు. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వమే వారికి సమాధానం చెప్పాలి. మంత్రులు జిల్లాలకు వెళ్లి, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలి" అని కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు.

## రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

మొదటిపేజీ తరువాయి
పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంధన పొదుపునకు దిల్లీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు వారంలో రెండు రోజుల వర్క్-ఫ్రమ్-హోమ్ (ఔఖీఎ) విధానాన్ని అమలు చేయాలని, ఆఫీస్ సమయాల్లో మార్పులు చేయాలని, ఉద్యోగులు కార్ పూలింగ్ పద్ధతిని అవలంబించాలని సూచించింది. ఇందుకు సంబంధించి దిల్లీ కార్మికశాఖ ఆదివారం అడ్వైజరీ జారీచేసింది.దేశ రాజధానిలో రోజువారీగా అధిక మొత్తంలో ఇంధన వినియోగానికి ఆఫీస్‌లకు రాకపోకలు సాగించడమే కారణమని దిల్లీ ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ ఇంటి నుంచే పని చేసుకునే వెసులుబాటు కల్పించడం వల్ల ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తాజా అడ్వైజరీలో పేర్కొంది. ఉద్యోగులు ప్రజా రవాణా వ్యవస్థలను, కార్ పూలింగ్ పద్ధతులను వినియోగించాలని సూచించింది. ఆన్‌లైన్‌లో సమావేశాలు నిర్వహించుకోవడం ద్వారా ప్రయాణ ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించింది.
ఆసుపత్రులతోపాటు ఇతర వైద్య, ఆరోగ్య సంస్థలు, విద్యుత్, నీరు, పారిశుద్ధ్యం, మున్సిపల్ తదితర సర్వీసులు ఈ అడ్వైజరీ పరిధిలో లేవని దిల్లీ కార్మికశాఖ తెలిపింది. మరోవైపు, 'మేరా భారత్, మేరా యోగ్‌దాన్' పేరుతో ఇటీవల ఓ కార్యక్రమాన్ని ప్రారంభించిన దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా.. ప్రైవేటు రంగం కూడా ఈ పొదుపు చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఇంధన పొదుపు ప్రాముఖ్యతపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని యాజమాన్యాలను కోరారు.

## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి
త్వరలోనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రెవెన్యూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి

**- రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా చేయాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

మేకార్తి దినపత్రిక మే -18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంపు, అన్ లోడింగ్ చేయడం, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా



అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 08.00 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. హమాలీలకు భోజనం, వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఆరోగ్యం.. ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు 2కే రన్

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో 2కే రన్**
**- హాజరైన ఎస్పీ మహేష్ బి గితే**

మేకార్తి దినపత్రిక మే -18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

విద్యార్థులు, యువతలో ఆరోగ్యం.. ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల్లో 2కే రన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. జెండా ఊపి 2 కే రన్ ప్రారంభించి.. అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ లో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్ కింద మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని, పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ నెల 19 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కెరీర్ ౘ నైపుణ్యాభివృద్ధి నిర్వహించి, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వంపై యువతకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన సిరిసిల్లలోని మినీ స్టేడియంలో క్రీడా దినోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, కరాటే, షటిల్ బ్యాడ్మింటన్




వంటి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22వ జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం వేములవాడ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హరిత హోటల్ సమీపంలోని పరిసరాలలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం సిరిసిల్ల కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని కె కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి ఉద్యోగ సాధన పేరుతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో యువత, కిశోర బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీవైఎస్ఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పదవి నుంచి బండి సంజయ్‌ను బర్తరఫ్

**- వేములవాడ తెలంగాణ చౌక్‌లో బిఆర్ఎస్ భారీ ధర్నా**
**- కాంగ్రెస్, బీజేపీలు కలిసి నిందితుడిని కాపాడుతున్నాయి..**
**- మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం: బిఆర్ఎస్ శ్రేణులు**

వేములవాడ ఆర్ సి, మే 18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన బండి సాయి భగీరథ్‌కు కఠిన శిక్ష పడాలని, ఈ కేసును పక్కదారి పట్టించకుండా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే తన మంత్రి, ఎంపీ పదవులకు రాజీనామా చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బిఆర్ఎస్ పట్టణ, అర్బన్, రూరల్, కోనరావుపేట మండలాల పార్టీ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి, బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నిరసన నినాదాలు చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కొడుకైన బండి సాయి భగీరథ్ ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేసి, చట్టం నుండి తప్పించుకోవడానికి ఎనిమిది రోజుల పాటు పరారీలో ఉండి చివరకు లొంగిపోయాడని మండిపడ్డారు. నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష పడాలంటే, కేంద్ర ప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన 'బేటీ బచావో - బేటీ పడావో' నినాదాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర మంత్రిగా బండి సంజయ్‌కు లేదా అని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు లోపాయికారీగా కలిసి పనిచేస్తున్నాయని, బండి సంజయ్ కొడుకు కేసు విషయంలో వారి అనుబంధం తేటతెల్లమైందని నాయకులు విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి నిందితుడిని కాపాడాలని చూస్తున్నాయని, బాధితురాలైన మైనర్ బాలికకు తగిన న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. వెంటనే బండి సంజయ్ తన పదవుల






నుంచి తప్పుకోవాలని, లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, అర్బన్ మండల సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, రూరల్ మండల అధ్యక్షులు గోసుకుల రవి, నిమ్మ శెట్టి విజయ్,వెంగళ శ్రీకాంత్, మల్లేశం, మారం కుమార్ నాయకులు మ్యాకల రవి, కోనరావుపేట మండల అధ్యక్షులు మల్యాల దేవయ్యలతో పాటు వివిధ మండలాల సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

వేములవాడ, మే 18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో సోమవారం రోజు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు, యాచకులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గట్టు భామిత మొదటి పుట్టినరోజు జ్ఞాపకార్థంగా ఆమె తల్లిదండ్రులు గట్టు మనుష, శ్రీకాంత్ సహకారంతో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా భక్తులకు, అవసరమైన వారికి ఆహారం అందించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన దాతకు, సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎర్ధండి రాజు, మల్యాపురం ప్రశాంత్ గౌడ్, వేముల సతీష్, గొంటి నవీన్, ఒగ్గ మహేష్, గాజర్ల రాకేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డాక్యుమెంట్ రైటర్స్ నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజు

వేములవాడ, మే 18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



వేములవాడ పట్టణ డాక్యుమెంట్ రైటర్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజును సంఘ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. రైటర్స్ వృత్తికి గౌరవం పెరగడంతో పాటు, కార్యాలయాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. సంఘ సభ్యుల ఐక్యతతో డాక్యుమెంట్ రైటర్స్ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు పంపరి నాగరాజు ఉపాధ్యక్షులు: సోమినేని మహేష్, నేరెళ్ల రమేష్ ప్రధాన కార్యదర్శి: పలమారి అనిల్ యాదవ్,సంయుక్త కార్యదర్శి: కొమ్మనపల్లి రాజశేఖర్ క్యాషియర్: తోట క్రాంతి క్రీడల కార్యదర్శి: గాజుల నరేష్ కార్యవర్గ సభ్యులు: జోగం శరత్ అద్దంకి రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బాధిత కుటుంభాల పరామర్శ చెరుకు శ్రీనివాస్ రెడ్డి .



మేకార్తి దినపత్రిక 18 మే సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి.తొగుట,ఇటీవల కాలంలో అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందిన కన్గల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి మృతి చెందగా వారి కుటుంభ సభ్యులను తొగుట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రమేష్,చిన్న నాన్న మాక్యాల యాదయ్య మృతి చెందగా వారి కుటుంబా సభ్యులను,జర్నలిస్ట్ నాగరాజు నాన్నమ్మ మృతి చెందగా వారి కుటుంబా సభ్యులను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రోజున, పరమర్శించారు,ఈ సందర్భగా అయన మాట్లాడుతు అధైర్య పడవద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చెరుకు విజయ్ రెడ్డి,అమర్,సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు కన్గల్ సర్పంచ్ పిట్ల సత్తయ్య,తొగుట సర్పంచ్ పాగల శోభ కొండల్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొంగరి నర్సింలు ముదిరాజ్,మాజీ సర్పంచ్ సిలువేరి రాంరెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లెంగాల సాయి,నాయకులు శ్రీనాకర్,భరత్ రెడ్డి,ఆదిత్య రెడ్డి,ప్రసాద్ రెడ్డి,పద్మ రెడ్డి,రామస్వామి,ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి,లింగారెడ్డి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు...

# 32 వేల రూపాయల చెక్కు అందజేత.

మేకార్తి దినపత్రిక మే 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ముసిని సంధ్యారాణి w/శ్రీ సుధాకర్ కి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 32 వేల రూపాయల చెక్కు మంజూరు కావడం జరిగినది. అట్టి చెక్కును వీరన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూర్న శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేయడం జరిగినది , ఈ సందర్భంగా సూర్న శ్రీకాంత్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది నిరుపేదలకు దేవుడిచ్చిన వరం లాంటిది అని, ఈ పథకం ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని తెలిపారు, ఈ సహాయం అందడానికి కృషిచేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, మరియు మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం కి బాధిత కుటుంబం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు పొన్నబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కొండాపురం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దింటి రాకేష్, కొమ్ము శంకరయ్య, గూడెపు నరసయ్య, బింగి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు .

# సిద్దిపేటలో నిర్వహించిన దళిత క్రైస్తవుల హక్కుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వంగ రాజేశ్వర్ రెడ్డి .

**– హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని వంగ రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.**

మేకార్తి దినపత్రిక మే 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం తన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సమాన అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో న్యాయం జరగాలని కోరారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేంతవరకు పరిష్కారం కోసం పోరాడాలని తెలిపారు . హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "గ్రామాలలో



దళితులుగా ఎన్నో అవమానాలు, అణచివేతలు ఎదుర్కొంటూ కూడా తమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలి అని వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు, రాయితీలు మరియు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, గృహాలు, స్కాలర్‌షిప్‌లు వంటి అనేక రంగాలలో అవకాశాలు కల్పిస్తూ దళితులు సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా మరియు రాజకీయంగా ఎదగడానికి ప్రభుత్వం సహకారం అందించాలి అని తెలిపారు. ముఖ్యంగా దళితులపై అవమానాలు, దాడులు లేదా వివక్ష చోటుచేసుకున్నప్పుడు రక్షణ కల్పించేందుకు అట్రాసిటీ చట్టం వంటి కఠిన న్యాయ పరిరక్షణలు అమలులో ఉన్నాయని చెప్పారు. అయితే ఈ చట్టాలు, రాయితీలు మరియు ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా నిజంగా ప్రతి దళిత కుటుంబానికి అందేలా, గ్రామ స్థాయిలో పూర్తిగా అమలులోకి వచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని వంగ రాజేశ్వర్ రెడ్డి తన ప్రసంగంలో స్పష్టం చేశారు. దళితులు రాజకీయంగా కూడా అత్యున్నత స్థాయికి ఎదగాలని, ప్రతి ఒక్కరు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు."ఈ అవగాహన సదస్సులో పలువురు సామాజిక కార్యకర్తలు, దళిత క్రైస్తవ సంఘాల నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాంసాగర్‌లో దాతృత్వం వెల్లివిరిసింది దుర్గమ్మ గుడికి మూడు గుంటల భూమి విరాళం.

**– హనుమాన్ ఆలయానికి స్టీల్ తలుపులు.**



మేకార్తి దినపత్రిక మే 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో రాంసాగర్ గ్రామ ఉప సర్పంచ్ ఏసిరెడ్డి మల్లారెడ్డి తండ్రి : బాల్ రెడ్డి , సుమారు రూ.6 లక్షల విలువ గల మూడు గుంటల భూమిని దుర్గమ్మ గుడికి విరాళంగా ఇస్తానని ప్రకటించారు. అలాగే గ్రామంలో గల శ్రీ హనుమాన్ ఆలయానికి గ్రామానికి చెందిన దాత అక్కెనపల్లి యాదవ రెడ్డి తండ్రి: అక్కెనపల్లి రాఘవరెడ్డి సుమారు రూ.15 వేల విలువగల స్టీల్ తలుపులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఏసిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ, "గ్రామ ప్రజల సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. మన గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయం చేయాలనే సంకల్పంతో గుడికి మూడు గంటల భూమి విరాళాన్ని ప్రకటించాను. దేవాలయాలు గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రాలు కావడంతో వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం నా వంతు సేవలను కొనసాగిస్తాను," అని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించిన దాతలను గ్రామస్తులు అభినందించారు. దాతృత్వ భావంతో ఆలయానికి అవసరమైన సదుపాయాలు కల్పించడం ఎంతో ప్రశంసనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. ఆలయ అభివృద్ధికి ఇలాంటి సహకారం మరింత అవసరమని, ఇతరులు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏసిరెడ్డి మల్లారెడ్డి వార్డ్ మెంబర్లు, కుల పెద్దలు, నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొని దాతలను అభినందించారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, మే 18, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి సెలవులు మరియు సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నెలకొంది. "కోరిన కోర్కెలను కొంగు బంగారంగా తీర్చే రాజన్న--భీమన్న" అనే విశ్వాసంతో తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం సరస్వతి నది అంత్య పుష్కరాలు, సమ్మక్క సారలమ్మ జాతర, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీశైలం దేవస్థానం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీగా భక్తులు భావిస్తున్నారు. ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు, సంతానప్రాప్తి, నూతన దంపతుల శుభజీవితం, కుటుంబ సౌఖ్యం వంటి కోరికలు స్వామివారిని ప్రార్థిస్తే నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. కోరికలు తీరిన అనంతరం భక్తులు తలనీలాలు, కోడెమొక్కులు, రుద్రాభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, చండీ హోమాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహాలింగార్చనలు, ఆకుల పూజలు తదితర మొక్కులు చెల్లిస్తున్నారు. అలాగే స్వామివారిపై విశ్వాసమున్న భక్తులు ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి తమ వంతు సహాయంగా విరాళాలు కూడా సమర్పిస్తున్నారు. భక్తులు స్వామివారికి తులాభారంగా బెల్లం, చక్కెర మరియు ఇతర నైవేద్యాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం నిత్య అన్నదాన సత్రంలో ఉదయం 6 గంటల నుండి 10:30 గంటల వరకు అన్నసత్ర టికెట్లు ఆలయ ప్రచార శాఖలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. స్వామివారి నివేదన అనంతరం నిత్య అన్నప్రసాద వితరణ



కొనసాగుతోంది. సోమవారం సందర్భంగా భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. అతి శీఘ్ర దర్శనం, శీఘ్ర దర్శనం, ఉచిత దర్శనం, అభిషేక టికెట్ల కౌంటర్లు, అద్దె కోడెల విభాగం తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భాస్కర శర్మ, ఆలయ ఏఈఓ జి. శ్రావణ్, ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముంబయి - హైదరాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై బిగ్ అప్‌డేట్



కేవలం 3 గంటల్లోనే హైదరాబాద్ నుంచి ముంబయికి ప్రయాణం..671 కి.మీ పొడవైన హైస్పీడ్ రైలు కారిడార్‌కు సిద్ధమైన డీపీఆర్

మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల గుండా సాగనున్న ట్రాక్

తెలంగాణలో 3 స్టేషన్లు..

హైదరాబాద్ (కోకాపేట), వికారాబాద్ తో పాటు తాజాగా చేరిన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మొత్తం 12 స్టేషన్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ప్రాజెక్టు మహారాష్ట్రలో 35 కిమీ భూగర్భ మార్గం..ఒకేసారి 1,215 మంది ప్రయాణించేలా 16 బోగీలతో నడవనున్న సూపర్ ఫాస్ట్ రైళ్లు

# హత్య కేసులో సంచలన తీర్పు

**– పది మంది నిందుతులకు యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష.**
**– నేరం చేస్తే శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.**
**– జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

మేకార్తి దినపత్రిక మే 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10) మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధానన్యాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. కేసు వివరాలు....బోయినపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు. ఇట్టి విషయం నచ్చని అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు బంధువులు( పది మంది) కలిసి అబ్బాయి వల్ల ఇంటి మీదకి గొడవకి పోయి అబ్బాయి కుటుంబ సభ్యులను కట్టెలతో రాడ్ లతో



మరియు చేతులతో కొట్టగా అబ్బాయి తండ్రి అయినటువంటి తునికి లక్ష్మీనారాయణకి బాగా గాయాలు అయ్యి చనిపోయాడు. ఇట్టి కేసులో మృతిని భార్య అయిన తునికి విజయ పిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పది మంది నిందుతులను రిమాండ్ కి తరలించారు. అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సరేష్ కుమార్ , రాజేంద్ర ప్రసాద్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు. శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో 10 మంది నిందుతులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అప్పటి ,ప్రస్తుత సి.ఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ సరేష్ , రాజేంద్ర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం చేయాలి

**- బందుకు సహకరించాలని తహసిల్దార్, ఎస్సైలకు ముందస్తు వినతి**

**- బంద్ పోస్టర్ ఆవిష్కరణ**

మేకార్తి దినపత్రిక మే 18 గంభీరావుపేట మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఏఐఓసిడి ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ షాపుల బంద్ ను విజయవంతం చేయాలని మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేశం, ఈరవేణి సంజీవ్ పిలుపునిచ్చారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. బంద్ పురస్కరించుకొని ముందస్తుగా తహసిల్దార్, ఎస్ఐలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ మందుల విక్రయాల ద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు, ఆంటీబయాటిక్ నార్కోటిక్ తదితర మందులు నేరుగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. అధిక డిస్కొంట్లతో ఆన్లైన్ వ్యాపారం చేస్తూ మెడికల్ షాప్ లపై జీవనాధారం కొనసాగిస్తున్న పలువురు చిన్న వ్యాపారాలు ఆన్లైన్ వ్యాపారం ద్వారా రోడ్డున పడే అవకాశాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వాటిని నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వ్యాపారంపై ఉన్న రెండు జీవోలు తక్షణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవోల రద్దు కొనసాగే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ బందుకు సహకరించాలని కోరారు. నిత్యం బీపీ, షుగర్ తదితర మందులు వాడే ప్రజలు ముందస్తుగా మందులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల మెడికల్ అసోసియేషన్ చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

మేకార్తి దినపత్రిక మే 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 37 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 37 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ గత 9 సంవత్సరాలు గా చేస్తున్న ఉద్యమం ఫలితమే నేడు కేకే కమిటీ ఏర్పాటు

మేకార్తి దినపత్రిక మే 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




అమర వీరుల బలిదానాలు తో తెలంగాణ ఉద్యమ కారుల ఉద్యమాలు పోరాటాలు తో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిన సమయంలో మేము ఉద్యమకారులమని ఉద్యమకారులే మర్చిపోయిన సమయంలో 9 సంవత్సరాల క్రితం పిడికెడు మందితో తెలంగాణ ఉద్యమకారుల ఫోరము ను ఏర్పాటు చేసి విడిపోయిన తెలంగాణ ఉద్యమకారులను చైతన్యం చేసి ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమము కోసం ఆత్మగౌరవం కోసం అధికార పార్టీ. ప్రతిపక్ష పార్టీలు ఉద్యమ నాయకులు ఆలోచించాలని గొంతు ఎత్తిన మొట్టమొదటి సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. చిన్న రాష్ట్రాల ఏర్పాటు అంటే జార్ఖండ్ ఛత్తీస్ గడ్ లాంటి రాష్ట్రాల ఏర్పాటు కోసం ఉద్యమం చేసిన ఉద్యమ కారులను ఏ విధంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి గౌరవిస్తూ సంక్షేమ ఫలాలు అందిస్తున్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ ఉద్యమకారుల కోసం అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ చేయాలని ఉద్యమం చేసిన సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. విడిపోయిన తెలంగాణ ఉద్యమకారులని వివిధ రాజకీయ పార్టీల లో ఉన్న తెలంగాణ ఉద్యమకారులని ఐక్యం చేస్తూ చైతన్యం చేస్తూ 33 జిల్లాలు తిరుగుతూ అనేక సదస్సులు నిర్వహిస్తూ తెలంగాణ ఉద్యమకారుల కోసం ఈ రాజకీయ పార్టీల ఆలోచించాలని ఉద్యమం చేసిన సంఘం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం .తెలంగాణ ఉద్యమకారుల సంతకాల సేకరణ. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి లేఖలు .రౌండ్ టేబుల్ సమావేశాలు .హైదరాబాదులో 33 జిల్లాల్లో ఉద్యమకారులకు సన్మానాలు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా లు.గన్ పార్కు వద్ద ధర్నా లు.పాద యాత్రలు . పోస్ట్ కార్డు ఉద్యమం .తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం గొంతు ఎత్తండి అని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు లేఖలు .స్వయంగా కలిసి అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ పెద్దలకి విజ్ఞప్తులు. 23 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిక చేయడం జరిగింది. కానీ ఆనాడు కెసిఆర్ విస్మరించడం జరిగింది ఉద్యమకారులని. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారుల అంశాన్ని అజెండాగా చేసి అన్ని రాజకీయ పార్టీలని కలిసి అసెంబ్లీ ఎన్నికలలో మీ మీ పార్టీల మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ కోసం మేనిఫెస్టోలో చేర్చాలని కోరడం జరిగింది. ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాడు పిసిసి అధ్యక్షులుగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ని కలిసి ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమ కారుల సంక్షేమం పై హామీలు చేర్చాలని కోరడం జరిగింది. ఆనాడు పిసిసి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల శ్రీధర్ బాబు ని కలిసి చర్చించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యము చేర్పించడం జరిగింది. ఆనాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో తెలంగాణ ఉద్యమకారులు ముఖ్య భూమిక పోషించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం జరిగింది విస్మరించినటువంటి పార్టీలకి తగిన గుణపాఠం నేర్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అనేక సదస్సులు బస్సుయాత్రలు ర్యాలీలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. హరి హర కళా భవన్ హైదరాబాదులో వేలాది మందితో సదస్సు పెట్టి రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఆ సదస్సులో ఆ రోజే పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి తో చర్చించి తెలంగాణ ఉద్యమకారుల హామీల అమలు కోసం కమిటీ ఏర్పాటు చేసుకుందామని హామీ ఇవ్వడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు ఈ కమిటీ ఏర్పాటు కోసం పొన్నం ప్రభాకర్ సీరియస్ గా ప్రభుత్వంతో మాట్లాడి ఈ కమిటీ ఏర్పాటులో ముఖ్య భూమికని పోషించడం జరిగింది. గత నెలలో తార్నాక లో వేలాది మంది ఉద్యమ కారుల తో సదస్సు నిర్వహించి వెంటనే కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయటం జరిగింది.ఆ సదస్సులో కూడా పొన్నం ప్రభాకర్ గారు ఫోన్ ద్వారా సంఘీభావం ప్రకటించి మాట్లాడటం జరిగింది కమిటీ ఏర్పాటు చేస్తున్నాం అని ప్రకటించటం జరిగింది గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం సంక్షేమ కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేస్తున్న ఉద్యమ ఫలితము ఈ కమిటీ ఏర్పాటు. ఈ కమిటీ ద్వారా నిజమైన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలని సంక్షేమ ఫలాల్లో అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం లక్ష్యం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం. సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ. తెలంగాణ పునర్నిర్మానం .తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటం. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని నేడు వేలాదిమంది ఉద్యమకారుల సభ్యత్వంతో 33 జిల్లాలలో మండల కమిటీలతో ఒక బలమైన ప్రజాసంఘంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిటారుగా నిలబడి తెలంగాణ ఉద్యమకారుల గొంతుకగా తెలంగాణ సమాజం కు దిక్సూచిగా పనిచేస్తుంది.డా: చీమ శ్రీనివాస్ ఫౌండర్ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

మేకార్తి దినపత్రిక,మే - 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 22వ తేదీన శుక్రవారం జిల్లా స్థాయి సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 22 వ తేదీన శుక్రవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు.మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న



వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల ఆద్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి.. వేడుకలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఘన స్వాగతం

మేకార్తి దినపత్రిక (మే 18) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరువరం మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నియమించిన మున్నూరుకాపు కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గారు తొలిసారిగా కరీంనగర్ వస్తున్న సందర్భంగా గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద మున్నూరు కాపు సంఘం మండల నాయకులు మరియు సంఘ సభ్యులు కలిసి బొమ్మ శ్రీరామ్ కు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కటకం తిరుపతి,మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు గంప వెంకన్న గొంటి సంతోష్, చీమలకుంటపల్లి సర్పంచ్ ప్రకాష్, గోపాల్పూర్ సర్పంచ్ కవిత సంతోష్, పురం శెట్టి బాలయ్య, గొల్లపల్లి రవి, బొడ్డు భూపతి, మున్నూరు కాపు యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు పుల్లెల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలయ్య, నరసింహులు, వీరయ్య, మల్లేశం,మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు



# జగిత్యాల జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ జి. రాజగౌడ్ కి వినతి పత్రం అందజేసిన బీసీ నాయకులు.

**– రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానములో ఇచ్చిన హామీ ప్రకారము 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. పెండింగ్ స్కాలర్ షిప్లను విడుదల చేయాలి.**

**– బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ.**



మేకార్తి దినపత్రిక మే 18 జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రం ఉదయం సోమవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనికి రావడానికి నిరుద్యోగుల ఓట్లే ప్రధాన కారణం. గత ప్రభుత్వం నిరుద్యోగలను నిర్లక్ష్యం చేసినందున వారి యొక్క ఆగ్రహానికి గురియై ఓటమి పాలు అయినారు. శ్రీ రేవంత్ రెడ్డి , శ్రీరాహుల్ గాంధీ గార్లు ప్రతి ఎన్నికల ప్రచారంలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని విస్తృతంగా ప్రచారం చేసి నిరుద్యోగుల నమ్మించినారు. కానీ, అధికారంలోకి వచ్చి రెండున్నర (2 1/2)సంవత్సరాల తర్వాత కూడా నిరుద్యోగులను పట్టించుకోకపోవడం చాలా దారుణం. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 69 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినారు. ఇంకా వివిధ శాఖలో భారీ ఎత్తున ఖాళీలు ఉన్నాయి. రిటైర్మెంట్ వలన, ప్రమోషన్ల వలన ఏర్పడిన ఖాళీలు భర్తీ చేయలేదు. అలాగే కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, అదనపు ఆఫీసులు ఏర్పడిన తర్వాత కూడా అదనపు పోస్టులు సృష్టించడం లేదు. భర్తీ చేయడంలేదు. వీటి యందు ఇంచార్జిలను నియమించుట ద్వారా కార్యకలాపాలు సరిగా కొనసాగడం లేదు. పరిపాలన కుంటుపడుతున్నది. ముఖ్యంగా పోలీస్ శాఖలో 18వేల కానిస్టేబుల్స్, ఎస్.ఐ.లు తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో, ఆదర్శ పాఠశాలల్లో, కస్తూరిబా పాఠశాలల్లో, ఎయిడెడ్ పాఠశాలల్లో కలిపి 30వేల పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. యూనివర్సిటీల్లో ప్రొఫెసర్, లెక్చరర్ల పోస్టులు 80% ఖాళీగా ఉన్నాయి. కావున రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి, 12000 కోట్ల బీసీ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరిస్తూ తెలంగాణ బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ రాష్ట్ర బీసీ నాయకులు వెన్న మహేష్, జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుంటి గంగారాం,కాసారపు సతీష్ గౌడ్, బందెల మల్లయ్య, సాల్వేర్ రాజేశం, పిండేరు శ్రవణ్ కుమార్, పాపాన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ఎంపీడీవో

**– మండల అభివృద్ధి అధికారి అనుముల రాజేందర్**



మేకార్తి దినపత్రిక మే 18 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మల గంభీరావుపేట గ్రామంలోని నాయకమ్మ గుడి వద్ద గల వడ్ల సెంటర్ ను ఈరోజు మండల అభివృద్ధి అధికారి ( ఎంపీడీవో ) ఎనుముల రాజేందర్ ఉదయం వేళనే ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సెంటర్ కొనుగోలు నిర్వాహకురాలు సి ఏ గోపగారి సంతోష మరియు సెంటర్ ఇంచార్జ్ బచ్చల శ్యామల మరియు అక్కడున్న ధాన్యం రాశుల రైతులతో మాట్లాడారు సెంటర్లో జరుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతులు సెంటర్ నిర్వాహకులు గన్ని బ్యాగుల కొరత వల్ల క్వాంటలు కావడం లేదని కాబట్టి నాయకమ్మ సెంటర్ కు దాదాపు 12 వేల గన్ని బ్యాగులు తెప్పిస్తే వారం రోజుల్లో ఒక్క వడ్ల గింజ మిగలకుండా మొత్తం సెంటర్ క్లోజ్ చేయొచ్చని తెలపడం జరిగింది. వెంటనే స్పందించిన ఎంపీడీవో రాజేందర్ గారు సివిల్ సప్లైపిడి గారితో మాట్లాడి గన్ని బ్యాగులను తెప్పించే విధంగా ఏర్పాటు చేశారు రైతుల సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కారం చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారికి రైతులు రైతు సంఘాల నాయకులు మల్యాల రాజు వీర్ సింగిల్ విండో డైరెక్టర్ పల్లె బాలయ్య గంటా శ్రీనివాస్ గంట రమేష్ గంధ్యడపు రాజు గంధ్యడపు రమేష్ గంజాడపు రాజేశం దండు శ్రీకాంత్ వీరబోయిన లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు....

# అనుమతులు లేకుండా బన్సాల్ తోక పేర్లతో అడ్మిషన్లు చేపడుతున్న కళాశాల యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**– ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్**

**– గతంలో ఫిర్యాదూ చేసిన చర్యలు తీసుకోవటంలో డిఐఈవో విఫలం**




మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి మే 18.

కరీంనగర్ జిల్లాలో బన్సల్ కళాశాల యజమాన్యం తను ఆడిందే ఆటగా తప్పుడు ఫలితాల చూపెట్టి తదనంతరం బాన్సల్ కళాశాల యజమాన్యం జిల్లాలో బోర్డు తిప్పేయడంతో మళ్ళీ తోక పేర్లతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేయాటానికి లేపిందన్నారు

గతంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బన్సల్ కళాశాల యజమాన్యంపై పలుమార్లు జిల్లా కలెక్టర్ ఇతరత్రా విద్యా అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు తద్వారా బన్సల్ కళాశాల యజమాన్యం వాళ్లు ఆడిందే ఆటగా ఇంటర్మీడియట్ ఫలితాలు అనంతరం బోర్డు తిప్పేసి విద్యార్థుల వారి తల్లిదండ్రులకు మొండిచేయి చూపిందన్నారు ఈరోజు విద్యార్థుల జీవితం రోడ్డు పాలు కావటానికి కారణం విద్యాశాఖ అధికారులే కారణమని ఆసహనం వ్యక్తం చేశారు ఇకనైనా డీఐఈఓ క్షేత్రస్థాయిలో జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలపై ప్రత్యేక నిఘా విభాగం ఏర్పాటు చేయాలన్నారు ఫలితాల అనంతరం బోర్డు తిప్పేసి విద్యార్థుల జీవితాలను రోడ్డుపై వేసి మళ్ళీ తోక పేర్లతో ముందుకు వస్తున్న బన్సల్ కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని యుగంధర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చంచల మురళి పినమల్ల భాస్కర్ వినయ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# మున్నూరుకాపు కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఘన స్వాగతం

మేకార్తి దినపత్రిక (మే 18) గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నియమించిన మున్నూరుకాపు కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గారు తొలిసారిగా కరీంనగర్ వస్తున్న సందర్భంగా గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద మున్నూరు కాపు సంఘం మండల నాయకులు మరియు సంఘ సభ్యులు కలిసి బొమ్మ శ్రీరామ్ కు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కటకం తిరుపతి,మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు గంప వెంకన్న గొంటి సంతోష్, చీమలకుంటపల్లి సర్పంచ్ ప్రకాష్, గోపాల్పూర్ సర్పంచ్ కవిత సంతోష్, పురం శెట్టి బాలయ్య, గొల్లపల్లి రవి, బొడ్డు భూపతి, మున్నూరు కాపు యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు పుల్లెల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలయ్య, నరసింహులు, వీరయ్య, మల్లేశం,మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# జన జాతీయ గరిమా ఉత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక, మే 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

గిరిజన మంత్రిత్వ శాఖ ప్రభుత్వం జన జాతీయ గరిమా ఉత్సవం 2026 (జన భాగధారి అభియాన్ ) కింద జిల్లాలోని వీర్నపల్లి మండలంలో మద్దిమల్ల, గర్జనపల్లి గ్రామాలను అలాగే రుద్రంగి మండలం మానాల గ్రామమును ఎంపిక చేశారు. ఈ పథకం ద్వారా అవగాహన కల్పించేందుకు ఈ నెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆయా గ్రామాలగిరిజన ప్రజలు ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి. కిసాన్ క్రెడిట్ కార్డ్, పీ ఎం జన ధన యోజన, అటవీ హక్కుల చట్టం పట్టా, రేషన్ కార్డ్, కుల ధ్రువ పత్రం, ఆరోగ్య సేవలు, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చేయడం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జన జాతీయ గరిమా ఉత్సవం 2026 (జన భాగిదారి అభియాన్) ను పోస్టర్లను ఆవిష్కరించారు. వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల తండా, సీతారామ నాయక్ తండా, జవహర్ లాల్ నాయక్ తండా, రుద్రంగి మండలంలోని వీరుని తండా, అడ్డబోర్ తండా, దేగావాత్ తండా, గాయిదిగుట్ట తండా, రుష్యా నాయక తండా, సర్పంచ్ తండా, మానాల, బడి తండా, చింతామణి తండా లలోని గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోస్టర్ల..**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా టూరిజం, హెరిటేజ్ అండ్ లాంగ్వేజ్ కల్చర్ పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జి నగేష్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసాచారి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ తో కలిసి ఆవిష్కరించారు.

# మార్కెట్ షెడ్డు నిర్మాణానికి ముగ్గు పోసిన సర్పంచ్

**– సర్పంచ్ మల్లు గారి పద్మ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక మే 18 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం మేజర్ గ్రామపంచాయతీ పాత గ్రామపంచాయతీ వద్ద ఖాళీ స్థలంలో నూతన మార్కెట్ యాడ్ కొరకై గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ. ముగ్గు పోయడం జరిగింది. ఈ నిర్మాణానికి గాను ఉపాధి నిధుల నుండి 10 లక్షలు గ్రామపంచాయతీ నిధుల నుండి ఐదు లక్షలు మొత్తము 15 లక్షలు మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ఈరోజు ముగ్గు పోయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ. ఇప్పుడు కూడా. కూరగాయలు అమ్మే రైతులు మరియు కొనేవారు ఎండకు ఎండుతూ వానకు నానుతూ. కూరగాయలు అమ్మే రైతులకు ఎంతో అవస్థ పడ్డారని వారి బాధ చూడలేక ఈ నిర్మాణం జరుగుతుందని సర్పంచ్ అన్నారు. కూరగాయలు అమ్మే రైతులు ఎన్నో ఏండ్ల కాల నెరవేరుతుందని ఇకనైనా షెడ్డు నిర్మాణం అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ కు సన్మానం**



మేకార్తి దినపత్రిక (మే 18) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరువరం మండల నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెదిరే విజేందర్, నక్క అంజయ్య, దురుముట్ల కిట్టు, నక్క దామోదర్, వేదిరే ఐలయ్య, ఓ ళ్లాలా శ్రీనివాస్ గౌడ్, న్యాత రమేష్, ఇక్కుర్తి కిరణ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com